## క్లుప్తంగా

### ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

**మహబూబాబాద్ అర్బన్:** మహాత్మగాంధీ జ్యోతిరావు పూలే గురుకులాల్లో 6, 7, 8 తరగతుల్లో 2023 –24 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని బీసీ గురుకులాల కోఆర్డినేటర్ అనిత బుధవారం తెలిపారు. మొత్తం 2187 మంది విద్యార్థులకు గానూ 1922 మంది హాజరుకాగా 265 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

### 15నుంచి మిర్చి మార్కెట్ బంద్

**మహబూబాబాద్ రూరల్:** వ్యాపారస్తుల విజ్ఞప్తి మేరకు మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో ఈనెల 15 నుంచి మిర్చి మార్కెట్ బంద్ ఉంటుందని ఏఎంసీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ బుధవారం తెలిపారు.

### సీఎం కప్ క్రీడా పోటీలు

**కేసముద్రం:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు యువతి, యువకులకు వివిధ క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీపీ వోలం చంద్రమోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ రావు, తహసీల్దార్లు సాంబశివుడు, అబీద్‌అలీ పాల్గొన్నారు.

**గూడూరు:** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఈనెల 15నుంచి 17వ తేదీ వరకు సీఎం కప్ క్రీడా పోటీలకు ఈనెల 13వ తేదీ వరకు పేర్లు కార్యాలయంలో చూపబడిన పీడీల వద్ద నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ రోజారాణి తెలిపారు.

### రైతులను ఆదుకోవాలి

**మహబూబాబాద్:** అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందజేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఐలయ్య డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, మురళీకృష్ణ, దేవేందర్, సమ్మయ్య, లింగన్న పాల్గొన్నారు.

### విమర్శ చేయడం తగదు



**గార్ల:** కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువ సంఘర్షణ సభ విజయవంతం కావడంతో, ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ప్రియాంక గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పై బీఆర్ఎస్ మంత్రి శ్రీనివాస్‌యాదవ్ విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో శంషాద్‌బేగం, సుందర్, నానిగౌడ్, రాము, బిక్కు, సురేష్ పాల్గొన్నారు.

### సరస్వతీ నిలయంలో వికృత చేష్టలు



తరగతి గదిలో ఉమ్మేసిన గుట్కా మరకలు

**దోర్నకల్:** మండలంలోని చిలుకోడు గ్రామ జెడ్పీహెచ్ఎస్ ఆవరణ అసాంఘిక కార్యకలాపాలకు నిలయమవుతోంది. వేసవి సెలవుల నేపథ్యంలో పాఠశాల ఆవరణలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడం, పై అంతస్తులో ఓ తరగతి గది తెరిచి ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారు. పైఅంతస్తుకు వెళ్లే మెట్ల మార్గం వద్ద సిగరెట్ పీకలు, మద్యం బాటిళ్లు పడి ఉన్నాయి. పైఅంతస్తు తరగతి గదిలో ఉమ్మేసిన గుట్కా మరకలు, మూత్ర విసర్జన మరకలు కనిపిస్తున్నాయి. ప్రహరీ లేకపోవడం, వేసవి సెలవులు రావడం, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం, వాచ్‌మెన్ లేకపోవడంతో పాఠశాల ఆవరణతో పాటు తరగతి గదులు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి.

# ‘పది’ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**బయ్యారం:** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో మండలానికి చెందిన విద్యార్థులు 42.63శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలు నుంచి 190 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 81 మంది ఉత్తీర్ణత సాధించారు.

**మరిపెడ:** గురుకులంలో బి.జస్వంత్ 9.7, పిల్లి గౌతమ్ 9.0, గుడెల్లి భరత్ 9.0గ్రేడ్ మార్కులు సాధించగా, మోడల్‌స్కూల్‌లో ధనుష్‌కుమార్ 9.3గ్రేడ్ సాధించాడు.

**దోర్నకల్:** మోడల్ స్కూల్‌కు సంబంధించి 90శాతం ఉత్తీర్ణత సాధించగా, కర్నె సాజన్య 9.5 జీపీఏ సాధించింది. దోర్నకల్ జెడ్పీహెచ్ఎస్‌లో నల్గొండ గాయిత్రి 9.5 జీపీఏ, పెరుమాళ్ల సంకీస జెడ్పీహెచ్ఎస్‌లో శ్రీకాంత్, ధనలక్ష్మి 8.5 జీపీఏ, కన్నెగుండ్లలో తేజావత్ శ్రీనివాస్ 9.2 జీపీఏ, ముల్కలపల్లిలో వాంకుడోత్ యాకేష్ 8.5 జీపీఏ, చిలుకోడులో టి.ప్రియాంక 8.8 జీపీఏ సాధించింది. కస్తూర్బా పాఠశాలలో 64శాతం ఉత్తీర్ణత సాధించగా నీరజ, అంజలి 8.5 జీపీఏ సాధించారు.

**నర్సింహులపేట:** మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఎల్.ఉదయ్ 9.8, గుగులోతు రవీదర్ 9.7 జీపీలు సాధించారు. నర్సింహులపేట హైస్కూల్‌లో 110 మంది విద్యార్థులకు 101 మంది, మోడల్ స్కూల్‌లో 94 మంది విద్యార్థులకు 93 మంది పాసయ్యారు. కేజీబీవీలో 36 మందికి 32 మంది, పెద్దనాగారం హైస్కూల్‌లో 25 మందికి 23 మంది, మొత్తం 93శాతం ఉత్తీర్ణులయ్యారు.

**కురవి:** మండలంలోని మోద్గులగూడెం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన బి.వంశీ 10/10 జీపీఏ, నేరడ మోడల్ స్కూల్ విద్యార్థిని కలకోట వాసవి 10/10 జీపీఏ, జి.శ్యామ్ 9.7 జీపీఏ సాధించారు. కురవిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 97శాతం ఫలితాలు వచ్చినట్లు ప్రిన్సిపాల్ పుష్పజారెడ్డి తెలిపారు.

**మహబూబాబాద్ రూరల్ :** మండలంలోని కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఇందుర్తి సాయిలేఖ్య 10/10 సాధించింది. ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

**విద్యార్థులు కష్టపడి చదవాలి**



బి.వంశీ (10/10), కురవి



కలకోట వాసవి (10/10), కురవి



సాయిలేఖ్య (10/10), మహబూబాబాద్ రూరల్, కంబాలపల్లి



సీహెచ్ స్వాతిక 10/10, నెల్లికుదురు



శివాణి, 9.8, తొర్రూరు



ఎల్.ఉదయ్, 9.8 నర్సింహులపేట



బానోతు గణేష్ 9.8, నెల్లికుదురు



రసజ్ఞ, 9.8, కేసముద్రం



పోన్నం నాగేశ్వరి, 9.7, దంతాలపల్లి



అంజనప్రియ, 9.7, కేసముద్రం



డి.చందన, 9.7, గూడూరు



సాయితేజ, 9.7, పెద్దవంగర



కర్నె సాజన్య, 9.5, దోర్నకల్



చాపల ఉషశ్రీ, 9.5, కొత్తగూడ



సందీప్, 9.2, గార్ల

**మహబూబాబాద్:** గాదెరుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్‌కు చెందిన గుడిబోయిన కౌత్రిక్ 10/10 జీపీఏ మార్కులు సాధించగా ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అభినందించారు.

**గూడూరు:** మండలంలోని 13 ప్రభుత్వ, ఒక ప్రైవేటు పాఠశాలలో నామమాత్రం ఫలితాలు వచ్చాయి. అరవింద హైస్కూల్‌కు చెందిన ఎం.రక్షిత, కె.రాజు, సీహెచ్ అఖిల్‌కు 9.8 గ్రేడ్ రాగా, ఎంజేపీటీబీసీడబ్ల్యూకు చెందిన ధారావత్ చందనకు 9.7గ్రేడ్ వచ్చింది.

**దంతాలపల్లి:** మండలంలో ఉమ్మరికుంట్ల పాఠశాల వంద శాతం ఉతీర్ణత సాధించగా పెద్దముప్పారం పాఠశాల విద్యార్థి పోన్నం నాగేశ్వరి 10/10 జీపీఏ సాధించి మండలంలోనే ప్రథమస్థానంలో నిలిచాడు. దంతాలపల్లి పాఠశాలకు చెందిన గుగులోత్ హాసిక, దేవికనాయక్ 9.7 జీపీఏలతో ద్వితీయ స్థానం సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి రాము తెలిపారు.

**కేసముద్రం:** మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌కి చెందిన గొట్టం రసజ్ఞ 9.8 జీపీఏ, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన అంజనప్రియ 9.7 సాధించి మండల టాపర్‌గా నిలిచారు. శ్రీవివేకవర్ధనీ హైస్కూల్‌కి చెందిన మలిశెట్టి రాహిత్యవర్షిని 9.8, మామిడి అవినాష్ 9.8, నందస్ 9.8, యశ్వంత్ 9.8, సాధించినట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. సెయింట్‌జాన్స్ స్కూల్‌కి చెందిన రాహుల్ 10/10 సాధించినట్లు ప్రిన్సిపాల్ కిరణ్‌రెడ్డి తెలిపారు.

**గార్ల:** మండలంలోని సీతంపేట హైస్కూల్ విద్యార్థి వాసం సందీప్ 9.2 జీపీఏతో ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్‌గా నిలిచారు. నిర్మలా హైస్కూల్‌కు చెందిన కటకం శ్రీహర్షిణి 9.8 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచింది. విశ్వశాంతి హైస్కూల్‌కు చెందిన శివనాగచైతన్య 9.7, నిర్మలా హైస్కూల్‌కు చెందిన సీహెచ్ నివేదిత, టి.శ్రీజలు 9.7 సాధించి ద్వితీయస్థానంలో నిలిచారు.

**కొత్తగూడ:** మండలంలోని వివిధ పాఠశాలల నుండి 247 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 239మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. పొగుళ్లపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని చాపల ఉషశ్రీ 9.5 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

**ప్రభుత్వ పాఠశాలల హవా..**

**మరిపెడ రూరల్:** మరిపెడ మండలంలోని 10 ప్రభుత్వం పాఠశాలలు ఉండగా వాటిలో 8 జెడ్పీఎస్ఎస్ పాఠశాలలు, ఒకటి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, మరొకటి తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ కలిగి ఉన్నాయి. వీటిలో 2022–23 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 398 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 302 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 96 మంది విద్యార్థులు ఫేయిల్ అయినట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు.

**చిన్నగూడూరు:** మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మొత్తం 39 మంది విద్యార్థులకు 32 మంది ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 31 మందికి 30 మంది, జయ్యారం ఉన్నత పాఠశాలలో 27కు 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 91 శాతం ఉత్తీర్ణత సాధించగా, ముగ్గురికి అత్యధికంగా 9.0 గ్రేడ్ సాధించారని ఎంఈఓ పూల్‌చంద్ తెలిపారు.

**నెల్లికుదురు:** మండల వ్యాప్తంగా 91శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గుగులోతు రాము తెలిపారు. ఆలేరు పాఠశాలలో 95శాతం ఉత్తీర్ణత సాధించి సీహెచ్ స్వాతిక 10/10జీపీఏ, ఆదర్శ పాఠశాల విద్యార్థులు బానోతు గణేష్ 9.8, విష్ణు 9.7 సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.

**పెద్దవంగర:** మండలంలోని 5 పాఠశాలలకు చెందిన 239 మంది విద్యార్థులకు గాను 214 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 89.55 శాతం ఉత్తీర్ణత మండలంలో నమోదైంది. కేజీబీవీ, వడ్డె కొత్తపల్లి ఉన్నత పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేజీబీవీకి చెందిన ముస్కు ప్రతీక, మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలకు చెందిన చింతకింద సాయితేజ, రాచకొండ చందులు 9.7 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. కేజీబీవీకి చెందిన ఆకుల శ్రావణి 9.3 జీపీఏ సాధించి రెండో టాపర్‌గా నిలిచింది.

**తొర్రూరు:** మండలంలోని గుర్తూరు మోడల్ స్కూల్‌కి చెందిన విద్యార్థిని పోతుగంటి శివాణి 9.8 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. సంక్షేమ బాలికల గురుకులంకు చెందిన ఎం.మహేశ్వరీ 9.7 , మైనార్టీ బాలికల గురుకులానికి చెందిన ఐశ్వర్య, సమ్రీన్‌లు 9.7, అమ్మాపురం, హరిపిరాల, మాటేడు ఉన్నత పాఠశాలలకు చెందిన ఎస్. సాయిరాం, బి. శ్రీకాంత్, రక్షితలు 9.5, తొర్రూరు పాఠశాలకు చెందిన డి. వంశీ, చెర్లపాలెం పాఠశాలకు చెందిన లోకేష్, సరస్వతీలు 9.2 జీపీఏ సాధించారు. మండలంలోని 11 పాఠశాలల నుంచి 498 మంది పరీక్షలు రాయగా 446 మంది ఉత్తీర్ణత సాధించగా 52 మంది ఫెయిలయ్యారు. గుర్తూరు ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది.



మహబూబాబాద్: (10/10) జీపీఏ సాధించిన కౌత్రిక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

### మంత్రి అభినందన

**మహబూబాబాద్:** పది ఫలితాల్లో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి సత్తా చాటారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. విద్యార్థులు, బోధనా సిబ్బందిని మంత్రి బుధవారం అభినందించారు.

## బస్తీ దవాఖానాను సద్వినియోగం చేసుకోవాలి

**మహబూబాబాద్:** బస్తీ దవాఖానాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో మున్సిపాలిటీ నిధులతో నిర్మాణం చేసిన బస్తీదవాఖానను బుధవారం వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ హరీశ్‌రాజ్, కౌన్సిలర్ మార్నెని వెంకన్న, కౌన్సిలర్ డౌలాగర్ స్వాతిశంకర్, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, కౌన్సిలర్లు పోతురాజు రాజు, ఎడ్ల వేణుమాదవ్, సలీం, జగన్, కోఆప్షన్ సభ్యుడు నిమ్మల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఖలీల్, వీరేందర్, గోపి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



బస్తీదవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు

## యువత భవిష్యత్ మెరుగునకు కృషి

**మహబూబాబాద్ రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థి, యువత భవిష్యత్ మెరుగునకు కృషి చేస్తామని పార్టీ నియోజకవర్గ నాయకుడు మురళీనాయక్ అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ నిరుద్యోగులను, తెలంగాణ ఉద్యమకారులను ఉద్దేశించి పేర్కొన్న ఐదు ప్రధాన అంశాల మేనిఫెస్టోను బుధవారం విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మురళీనాయక్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సరూర్ నగర్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం జరిగిన సభలో ప్రియాంక గాంధీ ప్రసంగించిన అంశాలపై యువతకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గంధసిరి శ్రవణ్, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కమలేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గార్లపాటి సాయితేజ, వార్డ్ కౌన్సిలర్లు కోడి నాగలక్ష్మిశ్రీను, సునీతరవి, యువజన నాయకులు పాల్గొన్నారు.

## త్వరితగతిన కాంటాలు నిర్వహించాలి



నెల్లికుదురు: ధర్నా చేస్తున్న రైతులు

**నెల్లికుదురు:** కొనుగోలు కేంద్రంలో వరిధాన్యం కాంటాలను వెంటవెంటనే నిర్వహించాలని తెలంగాణ రైతుసంఘం నాయకులు వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని మునిగలవీడు పరిధిలోని శ్రీరామగిరి సొసైటీ కొనుగోలు కేంద్రం వద్ద ప్రధాన రహదారిపై రైతులతో కలిసి బుధవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, చిర్ర వెంకన్న, అజయ్, అఫ్జల్, మురళి, రాజన్న, వీరయ్య, లింగయ్య, సైదులు, రైతులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ వ్యాపారులకు విక్రయం**

**దోర్నకల్:** అకాల వర్షాలతో పాటు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడం, మూడుసార్లు వర్షాలు రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**కురవి:** రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ అన్నారు. బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు జాటోత్ వెంకన్న, నెహ్రూ, పోచయ్య, వీరమ్మ పాల్గొన్నారు.

### అంగడివేలం వాయిదా

**తొర్రూరు:** పట్టణంలో ప్రతీ మంగళవారం నిర్వహించే వారాంతపు సంత నిర్వహణ కోసం చేపట్టే అంగడి వేలం వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలో అంగడి వేలం నిర్వహించారు. ఈ వేలంలో పశువుల రహదారికి, తైబజార్‌కు ఒకే ఒక టెండర్, గొర్రెలు, మేకల వేలంకు నాలుగు సీల్ టెండర్లు, కమేలాకు రెండు సీల్ టెండర్లు రాగా నిర్ణీత ధర పలకలేదు. తిరిగి ఈ నెల 15న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 13వ తేది సాయంత్రం 5 గంటల లోపు డీడీలను మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేయాలని చైర్మన్ తెలిపారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**గంగారం:** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గంగారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు గ్రామ స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమాసురేష్, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు సయ్యద్, సర్పంచ్‌లు చుంచ వెంకటలక్ష్మి, ఈసం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పుట్టలభూపతి గ్రామానికి చెందిన సోలం వీరస్వామి కానిస్టేబుల్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం తిరుమలగండి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పుట్టలభూపతి వరకు రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే సీతక్క పరిశీలించారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క

## క్రైం కార్నర్..

**చికిత్స పొందుతూ యువకుడు మృతి**

**తొర్రూరు రూరల్:** రోడ్డు ప్రమాదంలో ఓయువకుడికి తీవ్ర గాయాలైన వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై రాంజీనాయక్ తెలిపారు. మండలంలోని మాటేడు గ్రామ స్టేజీ వద్ద మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన ఎర్రం సంజీవ(30) అనే యువకుడు తన వ్యవసాయ బావి వద్దకు వేళ్లి పనులను ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో వరంగల్–ఖమ్మం జాతీయ రహదారి దాటుతుండగా తొర్రూరు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో సంజీవ తలకు తీవ్రగాయాలు కావడంతో వెంటనే తొర్రూరులోని ఓ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించి, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందగా, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**రైలుకింద పడి గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య**



**గార్ల:** రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం తెల్లవారుజామున గుండ్రాతిమడుగు రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. 19 నుంచి 20 సంవత్సరాల వయసు గల యువకుడు గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ సమీపంలో కొత్తగూడెం వెళ్లే కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడు బ్లూరంగు షర్టుపై తెలుపు గీతలు, బ్లాక్ పాయింటు ధరించాడు. చామనచాయ రంగు కలిగివున్నాడు. యువకుడి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో మార్చ్యూరీలో భద్రపరిచామని, మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది సెల్ నంబర్లు 94406 27537, 94407 00030 లను సంప్రదించగలరని ఎస్సై పేర్కొన్నారు.

**ఏపీలో కేసముద్రం వాసి మృతి**

**కేసముద్రం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కరివేదుల సంపత్‌రెడ్డి(46) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో బుధవారం మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సంపత్‌రెడ్డి వరంగల్‌లోని ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈక్రమంలో మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ఓ షాపులో ఎదుట సంపత్ రెడ్డి మృతి చెందాడు. అక్కడి పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా మృతిచెందిన సంపత్‌రెడ్డి ముఖంపై గాయాలు ఉండటంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి భార్య రవళి, కుమారుడు, కూతురు ఉన్నారు.

**యువకుడిపై హత్యాయత్నం**



**మహబూబాబాద్ రూరల్:** జిల్లా కేంద్రంలోని భవానీనగర్ తండాకు చెందిన జాటోత్ భాస్కర్ అనే యువకుడిపై అతడి భార్య తరపు బంధువులు హత్యాయత్నానికి పాల్పడ్డారని టౌన్ ఎస్సై వి.విజయ్‌రాం కుమార్ బుధవారం తెలిపారు. భాస్కర్ గతేడాది సెప్టెంబర్ 22వ తేదీన అతడి భార్య కల్పనను జిల్లా కేంద్రంలోని అడ్వకేట్స్ కాలనీ కట్టిలమండి ప్రాంతంలో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం పోలీసు కేసు నమోదు కాగా జైలుకు వెళ్లి వచ్చాడు. కొంత కాలంగా తన ముగ్గురు కుమార్తెలు, మృతురాలు బంధువులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్న భాస్కర్ అప్పుడప్పుడు మహబూబాబాద్‌కు వచ్చి వెళ్తున్నాడు. ఈక్రమంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో అతడు రైల్వే స్టేషన్‌లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న అత్త విజయ, బామ్మర్ది చందు, బంధువులు జయ, నాగరాజు, చంటి, సుభద్ర అక్కడకు వెళ్లి మళ్లీ మానుకోటకు ఎందుకు వచ్చావని ప్రశ్నించారు. ఉన్న ముగ్గురు కుమార్తెలు, తమను ఏమైనా చేస్తాడేమోనని వారు భయాందోళనకు గురై పాత కక్షలను మనుసులో పెట్టుకుని భవానీనగర్‌తండాకు తీసుకువచ్చి అతడిని కొట్టి చితకబాది హత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న బ్లూకోల్ట్స్ పీసీలు డి.నరేష్, బి.రమేష్ తెల్లవారు జామున సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం భాస్కర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**20క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత**

**నెల్లికుదురు:** మండలంలోని కాచికల్ గ్రామ శివారులో బుధవారం కొంతమంది అక్రమంగా నల్లబెల్లం నిల్వ ఉంచి తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో పోలీసులతో వెళ్లి సోదాలు నిర్వహించగా 20 క్వింటాళ్ల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నామని ఎస్సై క్రాంతి కిరణ్ వివరించారు.

**రెండు క్వింటాళ్ల గంజాయి పట్టివేత**

**నెల్లికుదురు:** రెండు క్వింటాళ్ల గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. మహబూబాబాద్ మండలంలోని ఓ గ్రామం నుంచి కొంతమంది సంచుల్లో సుమారుగా రెండు క్వింటాళ్ల గంజాయిని ఓ వాహనంలో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మహబూబాబాద్–నెల్లికుదురు మధ్యలో తనిఖీలో పట్టుబడినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సింది.

**ఐదుగురిపై కేసు నమోదు**

**మహబూబాబాద్ రూరల్:** మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గల పశువుల ఆస్పత్రి ప్రహరీని కూల్చివేసిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని రూరల్ ఎస్సై బి.రాంచరణ్ బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన కొలిశెట్టి సత్యనారాయణ, కమటం వెంకన్న, దరిపెల్లి పృథ్వీ, నరేష్, కోల్లు వెంకటరెడ్డి తదితరులు జేసీబీతో ప్రహరీ కూల్చివేశారని, జీపీ సిబ్బంది సైదులు ఫిర్యాదు చేశారన్నారు.

## సంక్షిప్త సమాచారం

**ఉద్యమకారులను గుర్తించాలి**

**కేసముద్రం:** మలిదశ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించాలని ఉద్యమకారుడు చాగంటి కిషన్ బుధవారం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో తాము ముందుండి ఉద్యమం చేశామన్నారు.

**విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు**

**మరిపెడ రూరల్:** 10వ తరగతి ఫేయిలైనంత మాత్రాన విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని గుండెపుడి జెడ్పీఎస్ఎస్ పాఠశాల హెచ్ఎం కుడితి ఉపేందర్‌రెడ్డి విద్యార్థులకు బుధవారం సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 30 మంది విద్యార్థులకు 26 మంది ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు.

**రెయిన్ గేజ్ ఏర్పాటు**

**పెద్దవంగర:** వర్షాబావ పరిస్థితులను అంచనా వేయడంలో వర్షాపాతం నమోదు ప్రక్రియ కీలకమని తహసీల్దార్ రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద రెయిన్ గేజ్‌ను ఏర్పాటు చేశారు.

**ఆలయ వార్షికోత్సవం**

**దోర్నకల్:** మండలంలోని ఉయ్యాలవాడ గ్రామ శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు బుధవారం చివరి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు నున్నా రమణ, నాయకులు డీఎస్ రవిచంద్ర, సర్పంచ్ నున్నా జయలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు లాల్‌మియా, ఎంపీటీసీ సభ్యులు మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

**ద్విచక్రవాహనాలు ఇవ్వాలి**

**కేసముద్రం:** మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఏఐసీటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ద్విచక్రవాహనాలను ఇవ్వాలని కోరుతూ ప్లకార్డులతో బుధవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న, సలీం, సూరయ్య, కొమురయ్య, జానీ, బిచ్చు పాల్గొన్నారు.

**తలనీలాల వేలం**

**కొత్తగూడ:** గుంజేడు ముసలమ్మ జాతర తలనీలాల సేకరణ కోసం బుధవారం సీల్డ్ టెండర్, వేలంపాట నిర్వహించారు. ముగ్గురు కాంట్రాక్టర్లు పోటీపడగా రాచకొండ కృష్ణ రూ.15లక్షలు అందరికంటే అధికంగా పాడి టెండర్ దక్కించుకున్నారు.

**బొడ్రాయి పునఃప్రతిష్ఠ పూజలు**



**కురవి:** మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం నిర్వాహకుడు బుక్కా స్వాతివీరన్న దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మనర్సింహారావు, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, ఆలయ మాజీ చైర్మన్‌లు సోమిశెట్టి శ్రీనివాస్, రాజునాయక్, ఆర్‌బీఎస్ కోఆర్డినేటర్ వీరన్న, నాయకులు రాజన్న, వెంకన్న, రమేష్, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించాలి

**గార్ల:** అకాల వర్షం, వడగళ్ల వానలకు వరిపంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గోపాలపురం, మద్దివంచ, గార్లలో దెబ్బతిన్న వరిపంటను ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో శంకర్, బజారయ్య, రవి, మల్లేష్, శ్రీరాములు, మైబల్లి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఏకం కావాలి

**నెహ్రూసెంటర్:** కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తు ప్రభుత్వ సంపదను దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వ మోదీ సర్కార్‌ను గద్దెదించేలా ప్రజలు ఏకం కావాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. 22, 23 వార్డు పరిధిలో ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మీ, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి